

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు శనివారం 02 డిసెంబర్ 2023 www.navatelangana.com

తగ్గిన ఓటింగ్ శాతం..!

ఎవరికి నష్టమో...

- ఓటింగ్ సరళిపై పార్టీల ధీమా
- సామాజిక వర్గాల ఓటింగ్ పై లెక్కలు
- అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్



నియోజకవర్గాల వారీగా ఓటర్లు, పోలింగ్ వివరాలు

నియోజకవర్గ	ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
దేవరకొండ	2,51,622	2,11,236	83.95
సాగర్	2,33,412	1,99,753	85.58
మిర్యాలగూడ	2,31,391	1,93,142	83.47
నల్గొండ.	2,44,460	1,99,234	81.50
మునుగోడు	2,52,646	2,31,197	91.51
నకిరేకల్	2,50,547	2,17,149	86 67
సూర్యాపేట	2,41,798	1,93,318	79.95
తుంగతుర్తి.	2,55,017	2,23,163	87.51
హుజుర్‌నగర్	2,47,592	2,13,702	86.31
కోదాడ	2,41,554	2,06,377	85.44
ఆలేరు	2,33,267	2,10,313	90.16
భువనగిరి	2,16,941	1,95,029	89.90

ఉమ్మడి జిల్లాలలో 2018, 2023లో నమోదైన ఓట్ల శాతం వివరాలు

నియోజకవర్గం	2018	2023
నల్గొండ.	85. 59	81.50
నకిరేకల్	88.90	86.67
మునుగోడు.	91.30	91.51
దేవరకొండ.	86 24	82.33
సాగర్	86.80	85.58
మిర్యాలగూడ	85.30	83.47
సూర్యాపేట	87.08	79.95
తుంగతుర్తి	86.33	87.51
హుజూర్‌నగర్	86.94	86.31
కోదాడ	89.44	85.38
భువనగిరి	90.77	89.90
ఆలేరు	91.47	90.16

నవతెలంగాణ- మిర్యాలగూడ

ప్రస్తుతం జరిగిన సాధరణ అసెంబ్లీ ఎన్నికల్లో 2018 ఎన్నికల కంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పోలింగ్ శాతం తగ్గింది.. గతంలో కంటే ఓటింగ్ శాతం తగ్గింది. ఈ ఎన్నికలో మునుగోడులో అత్యధికంగా 91.51శాతం పోలింగ్ నమోదైంది. ఇదే నియోజకవర్గంలో గతంలో 91.30 ఓటింగ్ నమోదైంది. గతంతో పోలిసే 0.21 శాతం అధికంగా ఓటు నమోదు అయ్యాయి. తుంగతుర్తి నియోజకవర్గం లో 2018లో 86.33శాతం ఓటు నమోదు కాగా ఎన్నికల్లో 87.51 శాతం నమోదైంది. అంటే గతంలో కంటే 1.18 ఒకటి శాతం ఈసారి అధికంగా ఓట్లు నమోదయ్యాయి. మిగిలిన పది నియోజకవర్గాలలో గతంలో కంటే ఓట్ల శాతం తగ్గింది. అని నియోజకవర్గాలలో ఒకటి రెండు శాతం మాత్రమే గతంలో కంటే ఓట్లు తగ్గడంతో దీనివలన ఏ పార్టీకి నష్టం జరుగుతుందోనని ఆయా పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఎన్నికల్లో అత్యల్పంగా సూర్యాపేటలో 79.95శాతం పోలింగ్ నమోదైంది. ఇదే నియోజవర్గంలో 2018 లో 87.08 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. గతంలో కంటే 7.13శాతం ఓట్లు తక్కువగా పడ్డాయి. గతంలో కంటే ఓట్లు తక్కువ నమోదు కావడంతో ఏ పార్టీకి నష్టం కలుగుతుందోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. సామాజిక వర్గాల వారీగా తమ పార్టీకి నమోదైన ఓట్లను అంచనాలు వేసుకుంటూ గెలుపోటములు నిర్ణయించుకుంటున్నారు. తగ్గిన ఓట్లు అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

- నియోజకవర్గానికి 14 టేబుళ్ల ఏర్పాటు
- ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు

5లో...

వ్యాపార వేత్తలను ఇబ్బంది పెట్టినట్టు నిరూపిస్తే రాజకీయాలనుండి తప్పుకుంటా

- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం

▸ వివరాలు మెయిన్‌లో..



నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై దాడి వెనుక రాజకీయ కుట్రను ఛేదించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

▸ వివరాలు మెయిన్‌లో..

ఉద్రిక్తత మధ్య నాగార్జునసాగర్ డ్యాం

- రెండవ రోజు సాగర్ లో కొనసాగుతున్న యుద్ధ వాతావరణం
- డ్యాం వద్దకు చేరుకున్న ఇరిగేషన్ ఉన్నతాధికారులు
- డ్యాం వద్ద 1000మంది పోలీసు బలగాలతో పహారా
- ఆంధ్ర జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి లేఖ రాసిన కెఎంఆర్‌బీ బృందం
- ఆంధ్ర ఇరిగేషన్ అధికారులు , పోలీస్ అధికారులపై తెలంగాణలో కేసు నమోదు ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కెఆర్ఎంబీ సభ్యులు
- నేడు సాగర్ కు కేంద్ర బలగాల రాక

▸ వివరాలు మెయిన్‌లో..







నోముల నర్సింహయ్య వర్ధంతి

నవతెలంగాణ-పెద్దవూర

మాజీ శాసనసభ్యులు నోముల నరసింహయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం అయన కుమారుడు నోముల భగత్ అతని కుటుంబ సభ్యులతో కలిసి వారి తండ్రి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాంచంద్రనాయక్, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , ఎంపీపీలు భగవాన్ నాయక్, బొల్లం జయమ్మ గుండేబోయిన కోటేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పిడగం నాగయ్య, కురాకుల వెంకటేశ్వర్లు, రవి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, పెద్ద బోయిన శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు అబ్బాస్,కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, కో ఆప్షన్ మెంబర్ చాపల సైదులు, హైమద్ అలీ, మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి, కళావతి, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగలి శ్రీనివాస్, బైరం కృష్ణ పాల్గొన్నారు.

టెన్షన్ టెన్షన్...



- లెక్కలలో అభ్యర్థులు
- గెలుపుపై ఎవరికి వారు ధీమా
- బూతుల వారీగా తమకు లభించిన ఓట్లపై ఆరా
- విశ్లేషణలో మునిగిన జనం

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులలో టెన్షన్, టెన్షన్ నెలకొంది. ఎన్నికలలో కాంగ్రెస్ ,బి ఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు కనిపించింది .దీంతో ఆయా పార్టీల నేతలు ఎవ్వరికి వారే తమకు అనుకూలంగా లెక్కలు వేసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఇక లెక్కింపు రేపు ఉంది. గెలుపోటములపై అంచనాల లెక్కలు మొదలయ్యాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు రవీంద్ర కుమార్, బాలు నాయక్ లు తమది గెలుపు అంటే తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో 310 పోలింగ్ బూతుల వారిగా ఎక్కడెక్కడ తమకు వచ్చిన ఓట్లపై లెక్కలు వేసుకొని విశ్లేషిస్తున్నారు. ఏ ప్రాంతాలలో ఆధిక్యం లభిస్తుందని దానిపై అంచనా లో మునిగారు. అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు ఇవే లెక్కల లో మునిగి తేలుతున్నారు. గత ఎన్నికల కంటే పోలింగ్ శాతం తగ్గినప్పటికీ ఆయా గ్రామాలు దేవరకొండ పట్టణంలో జనం నాడి విశ్లేషిస్తూ ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. గత ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పోల్చుతూ అభ్యర్థులు, జనాలు సైతం ఫలితాల అంచనాలలో మునిగిపోయారు. గత ఎన్నికలలో మండలాలు పోలింగ్ బూతుల వారిగా ఎవరికి ఎంత మెజార్టీ వచ్చింది. ప్రస్తుతం ఆయా బూతుల పరిధిలో ప్రభావం చూపగల నాయకులు ఏ ఏ పార్టీలవైపు ఉన్నారు కోణంలో లెక్కలు వేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎంత సానుకూలత ఉంది. ఎంతమంది ప్రజా కూటమి వైపు అనుకూలంగా ఓటు వేశారు, ప్రభుత్వ వ్యతిరేకత ఓటు ఎలా ఉంటుందని అంచనాలతో లోతైన విశ్లేషణ తో పలువురు బెట్టింగులు పెట్టేందుకు రహస్యంగా విశ్లేషిస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో 20వేలకు పైగా వలస ఓటర్లు ఉన్నారు. ఈ వలస ఓటర్లు ఎటు మొగ్గు చూపారని, స్థానిక ఓట్ల పరిస్థితి ఏంటన్న కోణంలో ఆలోచన లో పడ్డారు. ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థులు తమదే విజయం అంటూ వాళ్లతో లెక్కలు సైతం వెల్లడిస్తున్నారు. ఇరు పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తూ, మరోవైపు టెన్షన్ తో ఉన్నారు. రేపు జరిగే కౌంటింగ్ లో అభ్యర్థుల భవిష్యత్తు తేలనుంది.

కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి

ఆరుగురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ వర్గీయులపై బీఆర్ఎస్ వర్గీయులు దాడి చేయడంతో కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం రాత్రి చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ తరుపున మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు ఎన్నికల అధికారుల నుండి ప్రవేశం పాసును జారీ చేశారు. ఈ క్రమంలో గురువారం ఉదయం నుంచి జరుగుతున్న పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశం పాస్‌ను పొందిన కాంగ్రెస్ నాయకుడు జాలే నరసింహారెడ్డి కోరుట్ల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించేందుకు వెళ్లాడు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ నాయకుడు గ్రామ సర్పంచ్ దొండేటి మల్లారెడ్డి అడ్డుకున్నాడు. తనకు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించే అవకాశం ఉందని వాదించినప్పటికీ తీవ్ర పదజాలాలతో దూషించి పోలింగ్ కేంద్రం నుంచి నెట్టివేశాడు. ఈ సమాచారం నరసింహారెడ్డి తమ్ముడు జాలే తిలక్‌రెడ్డికి తెలియడంతో ఘటనా స్థలానికి తన సహచరులతో వెళ్లాడు. చిత్రియాల నుంచి కోరుట్లకు దాడికి పాల్పడేందుకు వస్తున్నారన్న అనుమానంతో పథకం ప్రకారం మల్లారెడ్డి అనుచరులు గొడ్డలి, రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో జాలే తిలక్ రెడ్డి, నల్ల గంటి శంకర్, బొడ్డుపల్లి యాదయ్య, పూల గాని నారయ్య, బొడ్డుపల్లి అంజయ్య, కృష్ణయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. నల్లగంటి శంకర్, బొడ్డుపల్లి యాదయ్యల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్కు తరలించారు. ఇరువర్గాల నుండి ఎటువంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

రాత్రి వరకు కొనసాగిన పోలింగ్

84.43 శాతం పోలింగ్

నల్గొండకు తరలించిన ఈవీఎంలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండలో గురువారం జరిగిన పోలింగ్ రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. నియోజకవర్గంలో చందంపేట మండలం కంబాలపల్లి, ముదుదండ్ల, దేవరకొండ మండలం తాటికోల్, గొట్టిముక్కల గ్రామాలల్లోని పోలింగ్ బూతులలో పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. పోలింగ్ తుది గడువు సాయంత్రం 5 గంటలు వరకు పోలింగ్ బూత్ లోకి వెళ్ళిన వారందరికీ ఓటు వేసే అవకాశం ఉండడంతో పోలింగ్ శాతం84.43 శాతం పెరిగింది. 2018 ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గం లో 85.98% పోలింగ్ నమోదు అయింది. గురువారం జరిగిన ఎన్నికలలో గతం కంటే1.55 శాతం తగ్గింది. నియోజకవర్గంలో2,51,622 ఓటర్లలో పురుషులు 1,27,181, స్త్రీలు1,24,425, థర్డ్ జెండర్16 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో1,08,559 పురుషులు,1,03,877 స్త్రీలు,8 మంది థర్డ్ జెండర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పీఏ పల్లి మండలం పెద్దగట్టు గ్రామపంచాయతీ పరిధిలోని బూడిదగ్గర పోలింగ్ కేంద్రంలో 100 శాతం పోలింగ్ నమోదయింది. 8 ఓట్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అందరూ ఓటును వినియోగించుకున్నారు. దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 87 పోలింగ్ కేంద్రంలో57.38 శాతం అతి తక్కువ ఓటింగ్ నమోదయింది. పోలింగ్ ముగిసిన వెంటనే ఈవీఎంలు, వివి ప్యాడులు, సిబ్బందిని భారీ పోలీసు భద్రత నడుమ దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించారు. అక్కడి నుంచి అర్ధరాత్రి నల్లగొండ జిల్లా కేంద్ర సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి స్టేట్ వేర్ గోదాం లోని స్ట్రాంగ్ రూమ్స్‌లోకి భారీ బందోబస్తుతో తరలించారు. ఈవీఎంలలో 13 మంది అభ్యర్థుల భవితవ్యం భద్రంగా దాగి ఉంది.



యువత ఓట్లు ఎటువైపు ?

నకిరేకల్‌లో సాయంత్రాకి ఊపందుకున్న ఓటింగ్

పెరిగిన ఓటర్లు, తగ్గిన పోలింగ్ శాతం

ఎవరి ధీమా వారిదే

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో 2018 ఎన్నికలతో పోల్చుకుంటే 2023 ఎన్నికలలో 23,280 మంది యువ ఓటర్లు పెరిగారు. వారు ఏ పార్టీ వైపు మొగ్గు చూపితే ఆ పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశం ఉందని పలువురు అంచనాలు వేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల నోటిఫికేషన్ లేకపోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ వల్ల వారు ఎటువైపు మొగ్గు చూపుతారో సందిగ్ధం నెలకొంది. 2018 ఎన్నికలలో 2,27,267 మంది ఓటర్లు ఉండగా 2,01,179 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని 88.49 పోలింగ్ శాతం నమోదయింది. ప్రస్తుత ఎన్నికల్లో 2,50,547 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,09,585 మంది పురుషులు, 1,07,562 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 2,17,149 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 86.67 పోలింగ్ శాతం నమోదయింది. 2014 ఎన్నికలతో పోల్చుకుంటే 2018 ఎన్నికల్లో 9.17% పోలింగ్ పెరిగింది. 2018లో 2,01,179 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా 2023 ఎన్నికలలో 2,17,149 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల పరంగా చూసుకుంటే 2023లో ఓటు హక్కు వినియోగించుకున్న వారి సంఖ్య పెరిగింది. ఓటర్ల సంఖ్య పెరిగిన మాదిరిగా పోలింగ్ శాతం పెరగలేదు. గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి 1.82 పోలింగ్ శాతం తగ్గింది.

చిరుమర్తి, వేముల ఢీ అంటే ఢీ

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల అయ్యేంతవరకు నకిరేకల్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధ్య డి అంటే డి అనే పరిస్థితి ఉంది. అధికార పార్టీ అభ్యర్థి తాను చేసిన అభివృద్ధితోపాటు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇస్తే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని జోరుగా ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30న జరిగిన ఎన్నికలలో నియోజకవర్గ వ్యాప్తంగా 86.67% పోలింగ్ నమోదయింది. ఉదయం 7:00 నుండి మధ్యాహ్న వరకు మందకొండిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి ఊపందుకుంది. దీంతో నియోజకవర్గంలో సుమారు 60 పోలింగ్ కేంద్రాల్లో ఆలస్యంగా పోలింగ్ ముగిసింది. పోటీలో ఉన్న అభ్యర్థులు మద్యం, డబ్బులు పంచుతున్నారన్న విషయం తెలిసిన ఓటర్లు తమకు రాకపోతాయా.. అన్న ఆశతో సాయంత్రం నాలుగు గంటల వరకు వేచి చూశారు. ఆ తర్వాత నాలుగు నుండి ఐదు గంటల మధ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. దీంతో పోలింగ్ ఆలస్యంగా ముగిసింది.

ఎవరి ధీమా వారిదే

పోలింగ్ రోజు మధ్యాహ్నం నుండే హస్తం హవా కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దీమా వ్యక్తం చేస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు చాప కింద నీరులా ఓట్లు పడుతున్నాయని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు దీమా వ్యక్తం చేస్తూ ప్రచారం చేశారు. ఒకింత నియోజకవర్గంలో హస్తం హవా జోరుగా సాగుతుందని, కారు డీలా పడిందని ఓటర్లు చర్చించుకుంటున్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం విలేకరుల సమావేశం నిర్వహించి నకిరేకల్ లో గెలిచేది, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది కాంగ్రెస్ పార్టీ నే అని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సైతం గెలుపు తనదేనని పేర్కొంటున్నారు. ఏదేమైనా ఇరువురిలో విజయం ఎవరిని వరించనుందో తెలియాలంటే ఈనెల 3 వరకు ఆగాల్సిందే.

పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

బీఆర్ఎస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం గత నలభై ఐదు రోజుల నుంచి నిద్రహారాలు మాని, అనునిత్యం పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, యావత్ నకిరేకల్ నియోజకవర్గ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలంగాణ ఉద్యమ కారులు, చిట్యాల మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గోధుమగడ్డ పద్మ జలంధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీడీఎస్ విద్యార్థుల వితరణ

నవతెలంగాణ-నార్కట్ పల్లి

ప్రపంచ ఎయిడ్స్‌డే సందర్భంగా కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, నార్కెట్‌పల్లి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ఆధ్వర్యంలో శుక్రవారం చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ హెచ్ఐవి బాధిత అనాథ పిల్లల కోసం విరాళాలను సేకరించారు. ఈ విరాళంతో పరిశుభ్రత కిట్‌లు, పోషకమైన ఆహారం, విద్యా సామగ్రి, వైద్య సామాగ్రి, రోజువారీ వస్తువుల వంటి ముఖ్యమైన వస్తువుల ఈ పిల్లల ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేశారు. సంస్థ నిర్వహణ సహాయంతో పిల్లలకు మద్దతు ఇవ్వగలిగినందుకు గర్వంగా ఉందని డాక్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశోధర షా, డాక్టర్ రాధిక మిత్ర ,ఇంటర్న్‌లు మరియు పి.ఆర్.ఓ చంద్ర శేఖర్, నర్సింగరావు.

సూర్యాపేట కౌంటింగ్‌కేంద్రానికి ఈవీఎం యంత్రాల తరలింపు



నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 30వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అనంతరం వచ్చిన ఈవీఎంలను పోలీసు భద్రత వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ చేసి సూర్యాపేటలోని కౌంటింగ్ కేంద్రమైన అగ్రికల్చర్ మార్కెట్ గోడౌన్‌కు అధికారులు శుక్రవారం తరలించామని తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు.తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గమునకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను గురువారం రాత్రి స్ట్రాంగ్ రూములో భద్రపరిచామని తెలిపారు. ఈనెల మూడో తేదీ ఆదివారం రోజు ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి ఈవీఎంలను స్థానిక పోలీసులు ఆర్మూర్ రిజర్వ్ కేంద్ర బలగాలతో పటిష్ట బందోబస్తు మధ్య కౌంటింగ్ కేంద్రమైన సూర్యాపేటలోని స్ట్రాంగ్ రూముకు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, సూర్యాపేట డీఎస్పీ రవి, పోలీసులు పాల్గొన్నారు.

ఓటేసిన ఓటర్లకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-కోదాడరూరల్,మోతె

నియోజకవర్గ శాసనసభఎన్నికల్లో తనకు ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకూ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. తనవిజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలకు, పార్టీ సభ్యులకు, కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఓడినా, గెలిచినా ప్రజల కోసం నీతిగా, నిజాయతీగా పనిచేస్తానని తనపై నమ్మకం ఉంచి ఓటేసిన ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- **అసెంబ్లీ ఎన్నికలలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**
- **కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి**



నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి ఆశ భావం వ్యక్తం చేశారు.శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తనకు సహకరించిన నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, యువతకు, నాయకులకు కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు,నాయకులు బాల్దురి సుధాకర్, ఈదుల కష్ణయ్య, కీసర సంతోష్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, బాణాలనాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ ఆడిన మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

శాసనసభ ఎన్నికలు ముగించడంతో సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు శుక్రవారం మోతె మండలంలోని తన సొంత గ్రామం రాఘవాపురంలో యువకులతో కలిసి శుక్రవారం వాలీబాల్ ఆడారు.నిన్నటివరకు ఎన్నికల బిజీలో ఉన్న సైదులు పోలింగ్ పూర్తవ్వడంతో వాలీబాల్ ఆడి సందడి చేశారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో 87.51 శాతం పోలింగ్

- **పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ఎన్నికలు**
- **తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి**

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గవ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గంలో 87.51 శాతం పోలింగ్ జరిగింది. తుంగతుర్తి నియోజకవర్గంలో మొత్తం 2,55,017 మంది ఓటర్లకు గాను 2,23,163 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మోత్కూరు మండలంలో 26953 మంది ఓటర్లకు గాను 22,881 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ శాతం 84.89. అడ్డగూడూరు మండలంలో 22,631 మంది ఓటర్లకు గాను 20,036 ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ శాతం 88.53. శాలిగౌరారం మండలంలో 39,386 మంది ఓటర్లకు గాను 34,239 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ శాతం 86.93జాజిరెడ్డిగూడెం మండలంలో 23,826 మంది ఓటర్లకు గాను 21,348 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ శాతం 89.60గా నమోదైంది. నూతనకల్ మండలంలో 28,135 మంది ఓటర్లకు గాను 24,675 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌శాతం 87.70గా నమోదైంది. మద్దిరాల మండలంలో 24,665 మంది ఓటర్లకు గాను 21,582 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 87.50గా నమోదైంది.తుంగతుర్తి మండలంలో 33,397 మంది ఓటర్లకు గాను 28,990 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 86.80గా నమోదైంది. నాగారం మండలంలో 23,691 మంది ఓటర్లకు గాను 20,631 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ శాతం 87.08గా నమోదైంది. తిరుమలగిరి మండలంలో 32,333 మంది ఓటర్లకు గాను 28,781 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 89.01. నమోదైనట్లు తెలిపారు. ఈవీఎంలను స్ట్రాంగ్‌లో ఉన్న తరలించి బందోబస్తు ఏర్పరచినట్లు తెలిపారు.



50 వేల మెజార్టీతో పద్మావతిరెడ్డి గెలుపు ఖాయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి 50 వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొండా పూర్ణచందర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండలపరిధిలోని చిమిర్యాల గ్రామంలో 500 నుండి 1000 లోపు ఓట్ల మెజార్టీ వస్తుందన్నారు.కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు.



శ్రీరామ కోటి ద్వితీయ స్తూపం మూడో వార్షికోత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని తిమ్మాపురంలో గల శ్రీ అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీరామ కోటి ద్వితీయ స్తూపం మూడో వార్షికోత్సవం కనుల పండుగ నిర్వహించారు ప్రతి సంవత్సరం కార్తీకమాసం పునర్వసు నక్షత్రం రోజున వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈరోజు 8 కోట్ల రామ నామాలను స్తూపం నిక్షిప్తం చేశారు. శ్రీ మలయాళ స్వామి లక్ష్మీనారాయణ ఆశ్రమం గంగాపురం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పరమాత్మ నందగిరి స్వామి వారు విచ్చేసి భక్తులను ఉద్దేశించి ప్రవచించారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎండి మీలా మహాదేవ్, మీలా వాసుదేవ్ ,గుండా శ్రీనివాసులు, గుండా చంద్రశేఖర్, గుండాయాదగిరి, గుండా ప్రభాకర్, గుండా రమేశ్, గుండా వెంకన్న, గుండా హరినాథ్,దేవర్శెట్టి వెంకటేశ్వర్లు ,వెంపటి తిరుపతయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు

ఓట్ల పాట్లు

- అభ్యర్థుల సర్కస్ ఫీట్లు
- నోట్ల పంపిణీలో అభ్యర్థుల మధ్య పోరు
- డబ్బుల కోసం రేయింబవళ్లు ఓటర్ల ఎదురుచూపులు
- కొన్ని వార్డులో పంపిణీ
- మరికొన్ని వార్డుల్లో మొండిచెయ్యి
- వరదల డబ్బు ప్రవాహం
- రాత్రి 11 గంటల వరకు సాగిన ఓటింగ్
- గెలుపోటములపై అభ్యర్థుల కసరత్తు

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల్లో ఎలాగైనా సరే గెలవాలన్న తపనతో అభ్యర్థులు ఓట్ల కోసం పలురకాల పాట్లు పడ్డారు.ప్రధానంగా పోలింగ్ సమయంలో గురువారం అభ్యర్థులంతా ఓటర్లను ఏదో ఒక రూపంలో ప్రసన్నం చేసుకునేందుకు తపించారు.ఇందులో భాగంగానే డబ్బు విషయంలో ఎంతకైనా సరే పంపిణీ చేయడానికి కుస్తీ పట్టారు. జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులతో కలుపుకొని దాదాపుగా 30 మంది పోటీ చేశారు. ఇందులో ప్రధానమైన పోటీదారులైన బీఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ, బీఎస్పీల మధ్య పోరు నడిచింది.ప్రధానంగా కొన్ని రోజుల నుండి ప్రచారంతో పాటు అన్ని విషయాలలో కూడా పోటీ పడుతూ వచ్చిన ఆ పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు చివరి అస్త్రంగా డబ్బులు పంపిణీకి శ్రీకారం చుట్టారు.బుధవారంరాత్రి నుంచి గురువారం పోలింగ్ కొనసాగే వరకు అభ్యర్థులు తమ అనుచరులతో పాటు గ్రామ,వార్డు బాధ్యుల ద్వారా డబ్బులను చేరవేసే ప్రయత్నం చేశారు.ప్రధానంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో డబ్బు ఏరులై పారింది.ఇక మద్యానికి అడ్డూఅదుపూ లేకుండాపోయింది.జిల్లాలో పోలీసుల నిఘాలోపం స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపించింది. అభ్యర్థుల అనుచరులు యథేచ్ఛగా ఇంటింటికి తిరుగుతూ పంపకాలు చేస్తూ వచ్చారు.గురువారం కీలకం కావడంతో సమయాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నంలో డబ్బులు విచ్చలవిడిగా ఓటర్లకు వెదజల్లారు. ప్రధానంగా సూర్యాపేట నియోజకవర్గంలో బీజేపీ ఇంటింటికి 2000 రూపాయలు పంచినట్టు విమర్శలు నెలకొన్నాయి.అదేవిధంగా కొన్ని గ్రామాల్లో 3000 రూపాయలు పంచినట్లు ప్రచారం నడిచింది. ప్రధానంగా ఈ పార్టీ వారు తమకు పక్కాగా ఓటు వేస్తారని భావించిన వారికి మాత్రమే డబ్బులు పంచారు.ఒకరకంగా వీరు కొన్ని వార్డుల్లో డబ్బులు పంపిణీలో బీభత్సకరమైన బ్యాటింగ్ చేశారని చెప్పక తప్పదు.ఇక బీఆర్ఎస్ మాత్రం 60శాతం చొప్పున రూ.2000 పంచినట్లు బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తాయి.ఈ క్రమంలో వార్డులలో కొంతమంది కౌన్సిలర్లు డబ్బులు పంచక పోవడంతో ఆయా వార్డులకు చెందిన ప్రజలు రోడ్డుకెక్కి గగ్గోలు పెట్టారు. ఇందులోనే కొంతమంది కౌన్సిలర్లు 60శాతం పంచకుండా అందులో 30శాతం నొక్కి మిగతాది పంచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మరికొన్ని వార్డులో ఇంకొందరు కౌన్సిలర్లు తమకు నచ్చిన వారితో పాటు మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఓటు వేసిన వారికే డబ్బులు పంపిణీ చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అధికార పార్టీకి చెందిన ఒక కౌన్సిలర్ తన



భార్య పుస్తె,తాడు అమ్మి వచ్చిన డబ్బును పంచుతున్నానని బిల్డప్‌లు ఇస్తూ 1000 రూపాయలు పంచుతూ మిగతా పైకం అమాంతం నొక్కినట్లు ఆ వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ మాత్రం 500 రూపాయల చొప్పున పంచగా బీఎస్పీ పార్టీ మాత్రం ఎంపిక చేసిన వార్డులలో 500 రూపాయలు చొప్పున పంపిణీ చేసినట్టు బహిరంగ విమర్శలు నెలకొన్నాయి. ఇదిగాక కొన్ని వార్డులలో పంపిణీ చేయకపోవడంతో అవార్డుల వారు ప్రధాన పార్టీల పై గుర్రుగా ఉన్నారు. కాగా రెండు ప్రధాన పార్టీల వారు పట్టణంలో పూర్తిస్థాయిలో డబ్బు పంపిణీ చేయక పోవడంతో ఇవి దక్కని ఆయా ప్రాంతాల ప్రజలు వీరిపై మండిపడుతున్నారు. డబ్బులు రాకపోవడంతో పంపిణీ దారుడి ఇంటి ముందుకు వెళ్లి ఓటర్లు గగ్గోలు పెట్టారు.ఇది గాక పోలింగ్ రోజున డబ్బు పంచుతారనే ఆశతో ఓటర్లు ఎదురుచూశారు. పట్టణ ప్రజలు ప్రధాన వార్డులలో ఉదయం నుండి రాత్రి వరకు ఇంట్లో పనులను మానుకొని అభ్యర్థులు డబ్బులు ఇస్తారేమోనని ఆశతో నివాసాల ఎదుట పలు కూడళ్లలో అమ్మలక్కలు చేరి డబ్బులు రాక కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు. కానీ ఎవరు కూడా రాక పోవడంతో మరుసటిరోజు ఉదయం పూటనైనా పంపిణీ చేస్తారని ఆశతో నిట్టూరుస్తూ కనిపించారు.డబ్బులు అందక పోవడం తో పోలింగ్ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నత్తనడకన సాగింది. అనంతరం బీజేపీ, బీఆర్ఎస్‌లు డబ్బులు పంచడంతో కొన్ని పోలింగ్‌కేంద్రాల వద్ద ప్రజలు పోటెత్తారు. దీంతో ఓటింగ్ రాత్రి 11 గంటల వరకు సాగింది.అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో మాత్రం బి.ఆర్.యస్ పార్టీ 1000 పంచగా కాంగ్రెస్ 500 పంచింది. కోదాడ,హుజూర్‌నగర్‌లలో కాంగ్రెస్,బీఆర్ఎస్ వారు ఓటర్లకు డబ్బు పంచినట్లుగా చర్చ నడిచింది.ఈ రకంగా ప్రధాన పార్టీలు ఓటర్లను పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చి కొనుగోలు చేయడానికి పలు రకాల సర్కస్ ఫీట్లు చేశారు.చివరి రోజును అభ్యర్థులంతా సాధ్యమైనంత వరకు డబ్బుతో ఓటర్లను గందరగోళానికి గురిచేశారు. ప్రతి అభ్యర్థి ఇచ్చిన నగదు మద్యాన్ని తీసుకున్నారు. నీకే ఓటు వేస్తామని నమ్మబలుకుతున్నారు. కానీ ఓటరు నాడి మాత్రం అంతుచిక్కడం లేదు.ఈ క్రమంలో అభ్యర్థులు మాత్రం తమ గెలుపోటములపై లెక్కలు కడుతూ తమ నివాసాల్లో బిజీగా కనిపించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఎన్నికలు చాలా ఖరీదైనవిగా మారాయి. డబ్బులు ఏరులై పారాయి. ఏది ఏమైనప్పటికీ 3 వ తేదీన నిర్వహించే కౌంటింగ్‌తో గెలిచే అభ్యర్థి భవితవ్యం తేలనుంది.

పోలీసుల వైఫల్యంతోనే దాడులు

- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి బాలు నాయక్

నవతెలంగాణ -దేవరకొండ



చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బి ఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి చేయడంలో పోలీసుల వైఫల్యమే అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనవత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా సమస్య ఆత్మక గ్రామాలైన కంబాలపల్లి, కోరుట్ల, చింతపల్లి మండలం లో కిస్తంపల్లి లో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేయడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని తమ ఎన్నికల ఏజెంట్ ద్వారా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, స్థానిక డిఎస్పీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారి అసమర్ధత వల్లనే చందంపేట మండలం కోరుట్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన జాల తిలక్ రెడ్డి అతని అనుచరులపై దాడి జరిగిందని ఆయన ఆరోపించారు .స్థానిక డిఎస్పి బీఆర్ఎస్ పార్టీకి ఏజెంట్గా మారి కానిస్టేబుల్ స్థాయికి దిగజారారని, అలాగే ఎన్నికల రిటర్నింగ్ అధికారి విఆర్ఓ స్థాయి పనులు చేస్తూ ఎన్నికలు సజావుగా జరగడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, వచ్చిన తర్వాత ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టమని వారిని గుర్తు పెట్టుకుంటామని ఆయన అధికారులపై విరుచుకపడ్డారు. ఈ ఎన్నికలలో అధికార పార్టీ ధన బలం ,పోలీస్ బలం ,అధికార బలం ఉపయోగించి ప్రజలను తమ వైపుకు తిప్పుకోవాలని చూసిన చాలా గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీతో ఓట్లు వేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలందరికీ మరియు మిత్రపక్షాల సిపిఐ, టిడిపి, సిపిఎం, టీజేఎస్ పార్టీలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీలు నల్లగాసు జాను యాదవ్, భవాని పవన్ కుమార్, డాక్టర్ వేణుధర్ రెడ్డి ,దంతం సంజీవరెడ్డి, తిప్పర్తి రుక్మారెడ్డి ,ఉన్న వెంకటేశ్వర్లు ,లోకసాని శ్రీధర్ రెడ్డి, దొంతినేని రాఘవేంద్రరావు ,యుగంధర్ రెడ్డి, యాసాని హనుమంత రెడ్డి, బి కు నాయక్, యు యూ నోస్, కిన్నెర హరికష్ణ, నర్రా బాలు, లోకసాని కష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యానికి నిదర్శనం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



ఒక ఊరి నుండి వెళ్లి ఇంకో ఊరుపై దాడి చేయడం సరైన పద్ధతి కాదని, ఇది కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో గురువారం రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణలో కాంగ్రెస్ వర్గీయులకు గాయాలు కావడానికి కాంగ్రెస్ నాయకులే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన జాలే నరసింహారెడ్డి కొంతమందికి మద్యం తాగించి కోరుట్ల గ్రామ సర్పంచిపై హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ క్రమంలోనే కోరుట్ల గ్రామస్తులు సర్పంచ్‌ను కాపాడుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ వారికి గాయాలయ్యాయి అన్నారు. పనికిమాలిన ఎగ్జిట్ పోల్తో సంబంధం లేకుండా కేసీఆర్ మూడోసారి సీఎం కాబోతున్నారన్నారు. శాసనసభ ఎన్నికలలో ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి కారు గుర్తుకు ఓటు వేసినందుకు ఓటర్లకు ఎన్నికలలో ముందుండి ఓట్లు వేయించిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పీఏపల్లి ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, వల్లపు రెడ్డి, టీవిఎస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, నీల రవికుమార్, మారుపాకుల సురేష్ గౌడ్, ఏడుపుల గోవిందు యాదవ్ పాల్గొన్నారు.

ఓటరు మహాశయులకు ప్రత్యేక ధన్యవాదాలు

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-చండూరు



2023 సార్వత్రిక ఎన్నికలలో గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి, ఆశీర్వదించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి తెలిపారు. శుక్రవారం చండూరులో విలేకరులతో మాట్లాడుతూ పత్రిక విలేకరులకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు, విద్యార్థి, మేధావులకు, కవులు, కళాకారులకు, ఎలక్షన్‌లో పాల్గొన్న సిబ్బందికి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, గుండు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తిన ఓటర్లు.. పెరిగిన ఓటింగ్ శాతం



- 2018లో 90.88 శాతం
- 2023లో 92.51 శాతం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు నియోజకవర్గం లో డిసెంబర్ 30న నిర్వహించిన శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు 92.51 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,52,648 మంది ఓటర్లు ఉండగా 2,31,197 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 92.51 శాతం పోలింగ్ నమోదయ్యేందుకు కారకులయ్యారు. ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకత వల్లే ఓటర్లు అత్యధిక మంది ఎన్నికల్లో ఓట్లేసినట్టు ప్రచారం జరుగుతుంది. ఓటర్లు రాష్ట్రవ్యాప్తంగా మార్పు కోరుకున్నట్టుగానే మునుగోడు లోను అదే మార్పును అనుసరించి ఎన్నికల్లో ఓటు చేసినట్టు తెలుస్తుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. మునుగోడు నియోజకవర్గం లో దాదాపుగా కాంగ్రెస్ గెలుపొందే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకుల,వివిధ పార్టీలకు చెందిన ఓటర్లు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల్లో వ్యతిరేక ఓటింగుకు గురికాక తప్పదనే చర్చ జరుగుతుంది. బిజెపి అభ్యర్థి చలమల్ల కష్టారెడ్డి ఎన్నికలకు ముందు రోజే తన ప్రచారాన్ని ముగించుకుని గుమ్మనంగా ఉండిపోయినట్టు ప్రచారం లో ఉంది.ఆయన సొంత మండలం నారా యణపురం, క్యాంప్ ఆఫీస్ కలిగిన చౌటుప్పల్ మండలంలో మినహాయిస్తే మిగతా ఐదు మండలాల్లో ఎక్కడ ఓటర్లకు డబ్బులు పంపిణీ చేపట్టలేదనే ఆరోపణలు ఉన్నాయి.అధికార బీఆర్ఎస్ కు అమ్ముడుపోయాడని సోషల్ మీడియాలో ప్రచారం సైతం అయింది .మునుగోడు నియోజకవర్గం1967లో ఏర్పడినప్పుడు నియోజకవర్గంలో 71931 మంది ఓటర్లు ఉన్నారు. 46710 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారి 59.93 శాతం ఓటింగ్ సాధించారు. 2023 ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య 2,52,648 మందికి చేరుకుంది.ఓటింగ్ శాతం సైతం పెరిగింది. నియోజకవర్గంలో చౌటుప్పల్, నారాయణపురం,మునుగోడు,చండూరు, మర్రిగూడెం, నాంపల్లి,గట్టుపల్ మండలాలు ఉండగా నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో అత్యధికంగా చౌటుప్పల్, నారాయణపురం మండలంలో 92.50శాతం ఓటింగ్ నమోదయింది.అత్యల్పంగా మర్రిగూడ మండలం లో 88.48శాతం ఓటింగ్ నమో దయింది.చౌటుప్పల్ మండలంలో 92.50, నారాయణపురం మండలంలో 92.50, మునుగోడు మండలంలో 91.88, చండూరు మండలంలో 91.55, మర్రిగూడ మండలంలో 88.48, నాంపల్లి మండలంలో 91.48,గట్టుపల్ మండలంలో 90.75శాతం పోలింగ్ నమోదయింది.

2023 నియోజకవర్గంలోని మండలాల పోలింగ్ శాతం వివరాలు

చౌటుప్పల్‌లో 92.50,నారాయణపురం 92.50,మునుగోడులో1.88,చండూర్‌లో91.55,మర్రిగూడెంలో 88.48,నాంపల్లిలో 91.48, గట్టుపల్‌లో 90.75,మొత్తం 92.51 పోలింగ్ నమోదైంది.

1967 నుండి 2023 వరకు పోలింగ్ శాతం వివరాలు

సం.	మొ.ఓట్లు	పో.ఓట్లు	పో.శాతం
1967	71937	64710	59.93
1972	85036	50473	59.35
1978	96 569	72765	75.35
1983	102086	71791	70.32
1985	119603	79192	66.21
1989	144628	101007	69.83
1994	152408	108058	70.90
1999	159933	116734	72.98
2004	165525.	115431	69.73
2009	212869	162547	76. 39
2014	209092	169246	80.94
2018	217760	197893	90.88
2022.	241805.	225192.	93.13
2023.	252648.	231197.	92.51

ఆలేరు నియోజకవర్గంలో ఓటింగ్ సరళి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఓటింగ్ సరళి చూసినట్లయితే జరిగిన ఎన్నికలలో 90,77 శాతం ఓటింగ్ పోల్ అయ్యాయి. ఎన్నికల అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2 లక్షల 33 వేల ,2 వందల 66 కాగా ,పోలైన ఓట్లు 2 లక్షల పదకొండు వేల 7,44ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో 34 వేల 246 ఓట్లు ఉండగా, 29,591 ఓట్లు పోలయ్యాయి. 86,41శాతం పోలింగ్ నమోదయింది. బొమ్మలరామారం మండలంలో 28,692 ఓట్లు కాగా, 26వేల 868 ఓట్లు పోలయ్యాయి. అత్యధికంగా 93 ,64 శాతం పోలింగ్ అయింది, తురకపల్లి మండలంలో మొత్తం ఓట్లు 27,323 కాగా , పోలైన ఓట్లు 25వేల328, 92,70 శాతం పోలింగ్ నమోదయింది. రాజపేట మండలంలో 29వేల 364 ఓటర్లు ఉండగా , 26,678 ఓట్లు పోలయ్యాయి. 91, శాతం పోలింగ్ నమోదయింది. యాదగిరిగుట్ట మండలంలో 40,496 ఓటర్లు ఉండగా, 36వేల 42 ఓట్లు పోలయ్యాయి. 89శాతం పోలింగ్ నమోదయింది. మోటకొండూరు మండలంలో 20,453 ఓటర్లు ఉండగా, 18,696 ఓట్లు పోలయ్యాయి. 91,41 శాతం పోలింగ్ నమోదయింది. గుండాల మండలం మొత్తం 25వేల 339 మంది ఓటర్లు ఉండగా, 23,422 పోలయ్యాయి. 92.43% ఓటింగ్ నమోదయింది. ఆత్మకూరు మండలంలో 24 వేల 654 మంది ఓటర్లు ఉండగా, 22,728 ఓట్లు పోలయ్యాయి. 92,19 శాతం పోలింగ్ నమోదయింది. వలిగొండ మండలంలో 2,699 ఓట్లు ఉండగా, 2,391 ఓట్లు పోలయ్యాయి. మేనంది పాయింట్ 88, 59శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల నిర్వహణ అధికారులు తెలియజేశారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

ఇటీవల రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మరణించిన కాసుల నీలమ్మ, బిచ్చాల లక్ష్మయ్య కుటుంబాలకు శుక్రవారం జెల్ల పరమేష్ యువసేన తరపున 5000 రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు అందజేశారు.అలాగే నిరుపేద కుటుంబాలకు చెందిన చెడదీపు సుశీల ,పక్కీరు బాలయ్య కుటుంబాలకు 2000 రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు ప్రసాద్, నగేష్, సందీప్, కమలకర్ నాగ రాజు, యూసుఫ్, ప్రభాకర్, ము త్యాలు, కళ్యాణ్ మనోహర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. జెల్ల పరమేష్ యువసేనకు ఈ సందర్భంగా పలువురు కతజ్ఞతలు తెలిపి అభినందించారు.



పోలింగ్‌కు ముందు కోడిబొమ్మ చీటీలు

- చికెన్ సెంటర్ల వద్దకు బారులు
- ఓటర్లకు షాక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పర్వం ప్రశాంతంగా కొనసాగింది. ఈ నేపథ్యంలో ఓట్ల కోసం ప్రలోభాల పర్వం జోరుగా కొనసాగింది. నాయకులు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఓటర్లకు నగదుతో పాటు చికెన్, మటన్ పంపిణీ చేశారు. నల్లగొండ జిల్లా, మిర్యాలగూడలో రాజకీయ పార్టీలు ప్రజలకు ఇచ్చిన తాయిలాలతో మాంసం ప్రియులకు పసందైన విందు అందకుండా దోబూచులాడింది. ప్రత్యర్థి పార్టీలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ ఎక్కడ చూసినా ప్రజలకు చికెన్ పంపాలనే ఉద్దేశంతో కోడి బొమ్మ చిట్టీలను పంచింది.ఎన్నికల సమయంలో అధికారులు చికెన్ సెంటర్లను మూయించారు. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత వెంటనే చికెన్ సెంటర్లకు కోడిబొమ్మ చీటీలతో చికెన్ సెంటర్ల ముందువందల మంది బారులు తీరారు. ఒక్కసారిగా వందల మంది చికెన్ సెంటర్లకు రావడంతో అందరికీ ఇవ్వలేక చికెన్‌షాప్ యజమానులు చేతులు ఎత్తేశారు. దీంతో ఓటర్లు టోకెన్లు వారి వద్దకు వెళ్లి ఆందోళన చేశారు.తప్పనిసరిపరిస్థితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు టోకెన్‌కు రూ.150చొప్పున పంపిణీ చేశారు.అందులోనూ రూ.100, రూ.50 నోట్ల కోసం తీవ్రఇబ్బందులు పడ్డారు.ఇబ్బమిర్యాలగూడ ప్రజలు రాజకీయ నాయకుల ఎత్తులను చూసి ముక్కున వేలేసుకున్నారు.



ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

- నియోజకవర్గానికి 14 టేబుల్‌లో ఏర్పాటు
- ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్గొండ జిల్లాలో రేపు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్వి కర్ణన్ తెలిపారు. తిప్పర్తి మండలం అనిశెట్టి ధుప్పల పల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో డిసెంబర్ 3 ఉదయం 8 గంటలకు నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడ్, నకిరేకల్, నాగార్జునసాగర్ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపును చేపట్టనున్నట్లు వివరించారు.

లెక్కింపునకు ఏర్పాట్లు

3న జరగనున్న ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తిప్పర్తి మండలం అనిశెట్టి ధుప్పల పల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మును గోడ్, నకిరేకల్, నాగార్జున సాగర్ నియోజకవర్గాలకు అసెంబ్లీ నియోజక వర్గాలకు వేరు వేరు కౌంటింగ్ హాల్‌లను ఏర్పాటు చేశారు. ఒక్కో నియోజకవర్గంలో ఈవీఎంల ఓట్ల లెక్కింపునకు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. లెక్కింపులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు లెక్కించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ప్రతి నియోజకవర్గానికి అదనంగా టేబుళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారు.

స్ట్రాంగ్ రూముల వద్ద భారీ భద్రత..

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద స్థానిక పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వ్, కేంద్ర బలగాలతో స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఉన్నవారికే స్ట్రాంగ్ రూమ్స్‌లోకి అనుమతి ఇస్తున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద 24 గంటల పటిష్ట నిఘా, భద్రతను ఏర్పాటు చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రమైన రాజపేటలో డప్పు కళ్యాణి, బైండ్ల సత్తయ్యలు నా ఆరోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాలకు శుక్రవారం గౌటె లక్ష్మణ్ 50 కిలోల చొప్పున బియ్యం ఆర్థిక సాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో పూస రాజు, కనకయ్య, భూపాల్, సదనదమ్మ, ప్రభాకర్, కర్ణకర్, భాస్కర్ , అరుణ్, చింటు, బాలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com

గెలుపు మాదే అంటే, మాదే... సోషల్ మీడియాలో ప్రచారం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

దాదాపు నెల 15 రోజుల పాటు ఓర ఓరిగా సాగిన ఎన్నికల ప్రచారంలో మునిగి తేలిన నాయకులకు 30వ తేదీన ఎన్నికలు నిర్వహణ పూర్తి కాగానే, ఫలితాలపై ఆలేర్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులకు పోటీలో పాల్గొన్న నేతలకు టెన్షన్ టెన్షన్ మొదలైంది. ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ప్రజలందరికీ చెందేల అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అప్పటికి , మూడోసారి 2023, నవంబర్, 30వ తేదీన జరిగిన ఎన్నికల బరిలో నిలిచారు. ఆలేరు నియోజకవర్గం లోని ఏ మండలం, ఏ గ్రామం చూసిన, ఏ నలుగురు కలిసినా, ఎమ్మెల్యేగా గెలుపు ఎవరినివారిస్తుందని చర్చోప చర్చలు జరిపారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యంగా ఏ గ్రామంలో విధంగా తమ పార్టీకి అనుకూలంగా ఓటింగ్ జరిగిందని వ్యక్తిగతంగా ఫోన్లలో, గ్రామాలలో రచ్చబండ వద్ద చర్చించుకున్నారు. గేలుపోటములపై పై ఆయా నేతల కార్టూన్స్ ఫోటోలు పెట్టి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఎన్నికల్లో పోటీ చేసిన నేతలకు మనమే గెలుస్తున్నామని ఫోన్లు చేసి మరి కార్యకర్తలు ధైర్యం చెప్పారు. మూడోసారి పోటీ చేస్తున్న అధికార పార్టీకి సాధారణంగా వ్యతిరేకత ఉంటుంది.

బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు పనిచేసేవి

అభివద్ధి సంక్షేమ పథకాలేనని బీఆర్ఎస్ నేతలు గట్టిగా నమ్ముతున్నారు.ఇవన్నీ ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సునీత కలిసి వచ్చే అంశాలు. లక్ష ఆపై ఉన్న వారికి రుణమాఫీ రద్దు కాకపోవడంతో వారు ప్రభుత్వంపై వేతిరేకత కనబరిచారు. అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందకపోవడం, ఎన్నికలలోపే రైతుబంధు పడుతుందని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి. హరీష్ రావు పలు ప్రచార సభల్లో చెప్పినప్పటికీ అది అమలు కాలేదు. ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల నుండి , పోస్టల్ బ్యాలెట్ లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు లభించింది. బిఆర్ఎస్ పార్టీకి ఆర్టీసీ, రెవెన్యూ, మరియు ఇతర శాఖల ఓటర్ల నుండి వ్యతిరేకత కనబడింది. ఐదు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సిన పిఆర్సి, పెంపు సకాలం జరగకపోవడంతో అసంతప్తిగా ఉన్నారు. ఐదు సంవత్సరాల క్రితం 2018 సంవత్సరంలో, పిఆర్సి కి బదులు కేవలం ఐదు శాతం, ఐ ఆర్ ప్రభుత్వం పెంచడంతో ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు సంతప్తిగా లేరు. పేరిగిన ధరలకు అనుగుణంగా పిఆర్సి పెంచాల్సి ఉన్నప్పటికీ, 2023 జనవరి మాసంలో పిఆర్సి పెంపు కొరకు ,కమిషన్ వేయాల్సి ఉండగా జూలై మాసంలో ప్రభుత్వం కమిషన్ వేసినట్లు తెలుస్తోంది. పేరిగిన రాష్ట్ర బడ్జెట్ కారణంగా ఉద్యోగులకు వేతనాలు సైతం సకాలంలో ప్రభుత్వం అందించలేక పోతుంది. ఆర్సి పెంచి సకాలంలో వేతనాలు అందించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు ఆలేరు ఎస్‌టిఓ కార్యాలయం ముందు అనేక పర్యాయాలు ధర్నాలు నిర్వహించి నిరసన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కి సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పాటు, పలుమార్లు డీఎస్సీ రద్దు కావడం , పేపర్ లీకేజీ తో ప్రభుత్వంపై యువతకు వ్యతిరేకత ఏర్పడింది. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలన చాలని నిరుద్యోగులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గ్రామల అభివృద్ధి పనులలో సర్పంచులకు బిల్లులు రాక, కాంట్రాక్టు నిర్వహించిన వారికి సకాలంలో బిల్లులు అందక ప్రభుత్వంపై కాంట్రాక్టర్ల నుండి వ్యతిరేకత వుంది.

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో

అభివృద్ధి పనులు మొక్కుబడిగా సాగడం, ప్రభుత్వ కార్యాలయాలు ఇతరుల ప్రాంతానికి తరలించడం 100 పడకల ఆసుపత్రి డిమాండ్ ఉండగా 30 పడకల ఆసుపత్రిని 15 పడగల కుదించడం తో అఖిలపక్షాల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం అనేక పర్యాయాలు ధర్నాలు, రాస్తారోకోలు రిలే దీక్షలు నిర్వహించారు. 2018 జూన్ సంవత్సరంలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కు ప్రభుత్వం సుమాకంగా ఉందని పత్రికాముఖంగా తెలియజేసినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదు. గంధమాల రిజర్వాయర్ నిర్మాణం, ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ వివిధ పక్షలు దీక్షలు, ధర్నాలు నిర్వహించి నిరసన తెలియజేశాయి. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునిత దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, ఎమ్మెల్యేగా ఉండి ఆమె పట్టించుకోలేదని రుసరుసలాడారు. సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ లతో, ఆలేరు రెవిన్యూ డివిజన్ ఇతర సమస్యలు పరిష్కరిస్తామని సునీతకు ఓటు వేయాలని రోడ్ షో, ప్రచారాలలో ఓటర్లను కోరినప్పటికీ, అది మాటలను ప్రజలు నమ్మినట్టు కనబడలేదు.ఈ అంశాలన్నీ కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి, బీర్ల ఐలయ్యకు కలిసి వచ్చే అంశాలుగా మారాయి. బీర్లఫౌండేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఐలయ్య కరోనా ఇతర సమయాలలో చేసిన సేవా కార్యక్రమాల తో ప్రజలను ఆకట్టుకున్నరు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బరువు బాధ్యతలను తన భుజాలపై వేసుకొని కార్యకర్తలకు , ప్రజలకు నేనున్నానని పనిచేశారు.

ఓట్లను చిల్చిన ప్రభుత్వ పథకాలు, సేవా కార్యక్రమాలు ఆలేరు నియోజకవర్గంలో

వైపు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, అసరా పింఛన్లు, రైతు రుణమాఫీ, రైతు బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ది పొందిన లబ్దిదారులు , అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుకున్న బిఆర్ఎస్‌కు బాసటగా నిలిచారు. ఎమ్మెల్యేగా గొంగిడి. సునీత తన సొంత నిధులు , దాతల సహకారంతో నిర్మించిన డయాలసిస్ సెంటర్ సేవలు అందుకున్న వారు, స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ, గ్రూప్ ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు, ఆలేరు పట్టణంలోని మార్కెట్ లో ఉచిత కోచింగ్, ఉచితంగా బుక్స్ పంపిణీ భోజనం ఏర్పాటు, వివిధ కంపెనీలతో జాబ్ మేళా ఏర్పాటు, రాష్ట్రంలోనే ఎక్కలేని విధంగా నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు , ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ ఏర్పాటు ,బునాదిగాని కాల్వ నిర్మాణ పనులు , ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్, గొంగిడి. మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుగా ఆలేరు నియోజకవర్గం లోని రైతులకు చేసిన సేవలు కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు , ఇరుపార్టీల నేతల సేవా కార్యక్రమాలు ప్రజల మనసు చూరగొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు, బీఆర్ఎస్ , కాంగ్రెస్, బీజెపి స్వతంత్ర అభ్యర్థులకు అభ్యర్థుల వారీగా ఇతరులకు ఓటు వేసిన అంశంపై పట్టణంలో పలువురు చర్చించుకున్నారు. ఈ నెల3న ఎవరి భవిష్యత్తు ఏంటని తేలనుంది.

‘బీర్ల గెలుపు ఖాయం’



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి , బీర్ల ఐలయ్య గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజన భాస్కర్ శుక్రవారం తెలిపారు. ఆలేరు పట్టణంలో ఆయన మాట్లాడుతూ బీర్ల ఐలయ్య గెలుపు కోరుతూ ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఓటు వేయడం అభినందనీయమన్నారు. బీర్ల ఐలయ్య ని ఎమ్మెల్యేగా కోరుకున్నారన్నారు. ఐలయ్య నాయకత్వం లో ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఐలయ్య గెలుపు కోసం పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఆలేరు నియోజకవర్గ నేతలకు ఎన్నిక ఫలితాలపై టెన్షన్ టెన్షన్ గెలుపుపై గ్రామాలలో రచ్చబండల వద్ద చర్చ.

రామన్నపేట మండలంలో 85.85 శాతం పోలింగ్



నవతెలంగాణ-రామన్నపేట

నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని రామన్నపేట మండలంలో గురువారం నిర్వహించిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 85.85 శాతం పోలింగ్ నమోదయింది. మండలంలో 24 గ్రామాలు, 14 మధిర గ్రామాలలో 59 పోలింగ్ పోలింగ్ స్టేషన్లలో 44,183 ఓటర్లుకు గాను 37,929 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 19,466 మంది, స్త్రీలు 18,463 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉత్సాహంలో కాంగ్రెస్.. నిరుత్సాహంలో బీఆర్ఎస్ శ్రేణులు

నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ శాసనసభ ఎన్నికలు గురువారం ప్రారంభమైన రెండు గంటల్లోనే ఎక్కువ భాగం ఓట్లు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు పడుతున్నాయన్న చర్చ విస్తృతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరాశ నిసృహలకు లోను కాగా, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబిక్కింది. రామన్నపేట మండల కేంద్రం మినహా ఏ గ్రామంలో చూసిన బీఆర్ఎస్ పోల్ చీటీలు రాసే శిబిరాలలో పెద్ద నాయకులు ఎవరు కనిపించకుండా పోయారు. ఆ పార్టీకి చెందిన నాయకులను, ప్రజా ప్రతినిధులను సంప్రదించిన సందర్భంలో నిరాశ నిస్పృహలతో, నిరుత్సాహంతో మాట్లాడుతూ కనిపించారు. కొందరు తమ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవర్తించిన తీరును నిందించుకుంటూ మాట్లాడుకుంటూ ఉండగా, మరికొందరు రాష్ట్రంలో మా బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, ఎగ్జిట్ పోల్స్‌ను నమ్మరాదని, నిజమైన ఫలితం బీఆర్ఎస్ కు అనుకూలంగా ఉంటుందని, తిరిగి బీఆర్ఎస్ పార్టే ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తుందని చెప్పుకుంటూ తమకు తాము ఓదార్చుకునే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ శిబిరాలు నాయకులు, కార్యకర్తలతో నిండిపోయి ఉత్సాహంగా కనిపించాయి. పోలింగ్ పూర్తయిన సాయంత్రం ఐదున్నర గంటలకు టీవీలలో వివిధ సంస్థలు నిర్వహించిన 15 రకాల ఎగ్జిట్ పోల్స్ వివరాలు అన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండడంతో, పూర్తి మెజార్టీ సాధిస్తుందని తెలుపుతుండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలు వేసింది. కాంగ్రెస్ కు అనుకూలంగా నినాదాలు చేస్తూ రోడ్లపైకి వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారారని ఆయన ఎన్ని సంక్షేమ పథకాలు పెట్టిన, మేము ఎంతో అభివృద్ధి చేశామని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు చెప్పుకుంటున్న ప్రజలు స్పష్టంగా మార్పును కోరుకుంటున్నట్లు కనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఏది ఏమైనా ఈనెల 3న నిర్వహించే ఓట్ల లెక్కింపు ఫలితాలే ఉత్సాహంలో ఉన్నవారికి, నిరుత్సాహంలో ఉన్నవారికి అందరికీ సమాధానం చెప్తోందని మరికొందరు చర్చించుకుంటూ కనిపించడం కొసమెరుపు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-భువనగిరి

డిసెంబర్ ఫస్ట్ ప్రపంచ ఎయిడ్స్ దినం 2023 నీ పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ఆసుపత్రి నుండి పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఈ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పరిపూర్ణ చారి ప్రారంభించారు. ప్రపంచ దినోత్సవం పురస్కరించుకొని వైద్య శాఖ అధికారి పరిపూర్ణాచారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణ, వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. డాక్టర్ వై పాపారావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై పూర్తి అవగాహన కల్పించారు. తదుపరి ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణ చారి, జిల్లా ఎయిడ్స్ అధికారి డాక్టర్ వై పాపారావు, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వినోద , జిల్లా ఎన్సీడీ అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ డీపీఎంవో పి ధరణి కుమార్, జ్యోతి సైదులు ,స్థానిక అర్బన్ కాలనీ వైద్య అధికారి బి నిరోషా ఇతర జిల్లా ఎన్జీవోస్ ,ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రామన్నపేట: ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మునిపంపుల పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్ సూచించారు. ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని మునిపంపుల పి హెచ్ సి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన, నిర్మూలన చర్యలు, తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లెదవఖానా వైద్యులు డా. చందస్వి డా. శివ సాయి, సూపర్వైజర్లు చంద్రకళ, గోపాలు, అడాలు, వా ణి శ్రీ, మల్లేశ, ఏఎన్ఎంలు మంజుల, సాదియ, గౌసియా, స్వరూప, గీత, కేతమ్మ, పద్మ, ఆదిలక్ష్మి, సంధ్య, రజిత, ప్రశాంతి, అరుంధతి, కవిత, రమణ, రత్న, ఆశా వర్కర్లు నీరజ, ఇందిరా, లలిత, అనురాధ తదితరులు ఉన్నారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల 10వ తేదీన మాసబ్ ట్యాంక్ హైదరాబాదులో జవహర్లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించనున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మూడవ నేషనల్ కన్వెన్షన్ ను జయప్రదం చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య న్యాయవాదుల సమక్షంలో కరపత్రాన్ని శుక్రవారం భువనగిరి కోర్టు ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్పా మూడవ జాతీయ సమావేశానికి న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోధా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్. సిద్ధి రాములు, శాంసన్, క్రిష్ణా రెడ్డి, శంకర్, సీనియర న్యాయవాదులు కల్లూరి రవీందర్ రెడ్డి, జి. బాబురావు, ఎస్. శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డిని కలిసిన బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-రాజాపేట

భువనగిరి ఎంపీ, తెలంగాణ స్టార్ క్యాంపస్ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శుక్రవారం బీర్ల ఐలయ్య కలిశారు. ఆలేరు, బోనగిరి నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ విధానం గురించి, పార్టీ అభివృద్ధి పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి యాదగిరిగుట్ట మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట 8వ వార్డు కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఓటర్లపై తల్లిదండ్రుల ప్రభావం



నవతెలంగాణ-భువనగిరి

2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా 18 ఏండ్లు వచ్చిన వారికి ఓటుకు దరఖాస్తు చేసుకొని అర్హత సాధించిన నూతన ఓటర్ల పై ఏ అభ్యర్థుల ఓటు వేయాలనే విషయంపై తల్లిదండ్రుల ప్రభావం స్పష్టంగా పడ్డది వారు సొంతంగా నిర్ణయం తీసుకున్నప్పటికీ తల్లిదండ్రులు సూచించిన పేర్లపైనే అధికంగా ఓటు వేసినట్లు పలువురు వివరించారు. నూతనంగా ఓటు వేసినప్పుడు చాలా ఆనందం కలిగిందని పేర్కొన్నారు. ఓటు కోసం తమ ఉదయం ఏడు గంటలకే తయారైన కుటుంబ సభ్యులతో కలిసే వెళ్లామని పేర్కొన్నారు. ఓటు వచ్చిన తర్వాత కళాశాలలోని విద్యార్థులతో, బంధువులతో ఓటు వేసే విధానం చర్చించినట్లు తెలిపారు. ఓటు వేసే దానికి తాము పండుగ లేక పుట్టిన రోజు లాగా తయారై వెళ్ళామని పలువురు పేర్కొన్నారు. తమను ఓటు అడుగుతుంటే కొత్త అనుభూతి వచ్చిందని వివరించారు. పలానా పార్టీకి ఓటు వేయాలని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు చెప్పినప్పుడు కొంచెం బాధ కలిగిన తమకు ఇష్టం ఉన్న పార్టీ కాకుండా ఇతరులకు వేయవలసి వచ్చిందని వాపోయారు. ఎన్నికల సమయంలో స్వతహాగా ఓటు వేయాలని అనుకున్న కొందరు అభ్యర్థులు ఇచ్చిన ధనాన్ని తల్లిదండ్రులు తీసుకోవడం బాధ కలిగించిందంటున్నారు. ఒకసారి పోటీ చేసిన పలుమార్లు పోటీ చేసిన అభ్యర్థులైన తమకు నూతన అభ్యర్థులేనని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మాత్రం తమ నిర్ణయం మేరకే ఓట్లు వేస్తామని వాళ్లు స్పష్టంగా చెప్పారు. పనులు చేసే అభ్యర్థులకే ఓట్లు వేస్తామని, పార్టీ అనేది రెండవ ఒపీనియన్ మార్చుకుంటామని తెలిపారు.

కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్థానిక అరోరా కళాశాలలోని కౌంటింగ్ సెంటర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ డీసీపీ రాజేష్ తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందించాలని అడిషనల్ కలెక్టర్లకు ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈవీఎంలలో సాంకేతిక లోపాలు గుర్తించి వెనువెంటనే సరిచేయాలన్నారు అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో కౌంటింగ్ సెంటర్ సమీపంలోకి రానీయకుండా చూడాలన్నారు.



ఘనంగా సొంటే పీర్ దర్గా గంధం ఊరేగింపు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని దర్గా హజరత్ సయ్యద్ షా సొంటె రహమతుల్లా అలయి దర్గా గంధం ఊరేగింపు శుక్రవారం భక్తి శ్రద్ధలతో లో నాతె షరీఫ్ పఠిస్తూ ఘనంగా నిర్వహించారు.అనంతరం దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక దువా చేశారు.ఈ సందర్భంగా దర్గా ముతవల్లి ఇబ్రహీం బియాబాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా సొంటే పీర్ దర్గా గంధం ఎంతో భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సొంటే పీర్ బాబా ఆశీస్సులు భువనగిరి పట్టణ ప్రజలపై ఉండాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ ఆఫీషియల్ కమెటీ మెంబర్ ఇంతియాజ్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలలో భాగంగా సొంటే పీర్ దర్గా గంధం ఎంతో భక్తి శ్రద్దలతో కుల మతాలకు అతీతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. భువనగిరి పట్టణం లో ఉర్సు ఉత్సవాలు మొదలైన నాటి నుండి భువనగిరి పట్టణ పోలీసులు తమ సహకారాలు అందించారని పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అమీన్ మేమన్ సయ్యద్ అయ్యుబ్ తాహేర్ నజీర్ షోయబుర్రహేమాన్ యూనుస్ భాయ్.అబ్రార్ ఎండీ ఇస్తియాక్ భక్తులు పాల్గొన్నారు.

ఎన్నిక ఏదైనా రాష్ట్రంలోనే మునుగోడు అత్యధికం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడు నియోజకవర్గం ఎన్నిక ఏదైనా రాష్ట్రంలోనే అత్యధికంగా ఓట్లు నమోదై చరిత్రలో నిలుస్తున్న మాట వాస్తవమే.నిన్న జరిగిన మునుగోడు సాధారణ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 2,52,648 మంది వీటిల్లో పురుషులు 1,26,223 మహిళలు 1,26,421 ఓటర్లు ఉన్నారు.2,31,197 ఓట్లు పోలై 91.51 శాతం రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గం అత్యధికం నమోదయింది.2022 జరిగిన ఉప ఎన్నికల్లో కూడా రాష్ట్రంలోనే అత్యధికంగా 93% పైగా నమోదై రికార్డు సష్టించింది .మునుగోడు నియోజవర్గంలో 7 మండలాలు 307 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండలంలో అత్యధికంగా గుండ్లోరిగూడెం 165 పోలింగ్ బూత్ లో మునుగోడు నియోజకవర్గంలోనే 98.99 శాతం ఓట్లు పోలైనాయి.అతి తక్కువగా మర్రిగూడ మండలం యరగండ్లపల్లి బూత్ నంబర్ 234లో 70.94 శాతంగా ఓట్లు నమోదయింది.ఏది ఏమైనా మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక నుండి రాష్ట్ర,దేశ రాజకీయాల్లో మునుగోడు అంటేనే పేరు మారుమోగిపోతుంది అని నియోజవర్గ ప్రజలు సంబరపడుతున్నారు

అయిల వీరస్వామి సేవలు చిరస్మరణీయం

నవ తెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఐల.వీర స్వామి, సేవలు చిరస్మరణీయమని, పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మామిడాల. బిక్షపతి అన్నారు. ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో శుక్రవారం, న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, ఐల .యాకయ్య అధ్యక్షత అయిల. వీర స్వామి 25 వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవానికి భూమి దక్కాలని ప్రతిఘటన పోరాటాలే శరణ్యమని కామ్రేడ్ అయిల వీర స్వామి పీడిత తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని కొనియాడారు. భూమి బుక్తి పీడిత ప్రజల విముక్తి కోసం ఉద్యమించాడని పేర్కొన్నారు. నూతన ప్రజాస్వామ్య విప్లవ సాధన కోసం అంకితమయ్యాడని చెప్పారు. నేడు టిఆర్ఎస్ కాంగ్రెస్ అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి. సహదేవ్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి, కల్లేపూ. అడవయ్య టంగుటూరు గ్రామ సర్పంచ్ కట్టా. సమరసింహారెడ్డి, అయిల. యకయ్య, మర్జోడు.సిద్దేశ్వర్, ఏలగందుల. సిద్దులు, వడ్డేపల్లి. బాలరాజ్, గిరి.రామచందర్, పెండ్యాల. శీను, భత్తుల. రాజిరెడ్డి, గాజుల. వెంకటేష్, రమేష్ తదితులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష తులసి దళార్చన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం నేరడ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో లక్ష తులసి దళార్చన శుక్రవారం వైభవంగా జరిగింది. స్వామివారి జన్మదినం కార్తీక మాస బహుళ పునర్వసు నక్షత్రం సందర్భంగా.. అర్చకులు పాండురంగాచార్యులు అర్చకత్వంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు లక్ష తులసి దళార్చన కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. మహిళా భక్తులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తమ సేవలను అందించారు. కమిటీ సభ్యులు రాపోలు యాదగిరి, ముషం రామస్వామి, పిల్లలమర్రి లక్ష్మయ్య, చెరుపల్లి గోవర్ధన్, గుర్రం బిక్షం, ముషం శ్రీనివాస్, పులిపాటి శ్రీనివాస్, ఆనందం వరదయ్య, కేబుల్ టీవీ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం కాచారం (కైలాస పురం) శుక్రవారం, రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగ పల్లి అంజయ్య స్వామి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖానలో అల్పాహారం బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి ప్రజలను భక్తి మార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తూ ప్రతి మంగళవారం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అన్నదానం నిర్వహిస్తూ సమాజ సేవలో తనవంతు పాత్ర పోషిస్తు మంచి గుర్తింపు తెచ్చుకుని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని, వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం హాస్పిటల్ లో అల్పాహారం, బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేశామని తెలిపారు.



కొనసాగుతున్న కౌంటింగ్ ఏర్పాట్లు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో అరోరా కళాశాలలో శాసనసభ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కోసం ఏర్పాటు చేస్తున్నారు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి నీటి బాటల్స్ ను ప్రభుత్వం పేర్కొన్న వస్తువులను నిషేధించనున్నారు .మీడియా కోసం ప్రత్యేకంగా స్క్రీన్ ఏర్పాటుచేసి వివరాలు తెలుపనున్నారు. కౌంటింగ్ దగ్గరికి ఏజెంట్లు, జర్నలిస్టులు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అందుకోసం ప్రత్యేకమైన పాసులను అందజేస్తున్నారు. అరోరా కాలేజీ సమీపంలో పూర్తిస్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలీస్ పహారాలో ఈవీఎంలు ఉన్నాయి ప్రత్యేకమైన కెమెరాలను స్క్వాడ్ లను నియమించారు. కౌంటింగ్ సిబ్బందికి అక్కడనే భోజనం వసతి మౌలిక సౌకర్యాలు కల్పించారు. లెక్కింపు సందర్భంగా మద్యం అమ్మకాలను నిషేధిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి క్యూ లైన్ ఏర్పాటు చేశారు. ప్రత్యేకమైన రెవెన్యూ సిబ్బంది ఎన్నికల సిబ్బందిని, పారిశుధ్య సిబ్బందిని నియమించుకున్నారు.

అంగట్లో ఓటు..!



- రిటైల్ గా అమ్ముకున్న వైనం
- నోటు అలవాటు చేసిన నేతలు
- నోట్ల కోసం రోడ్ ఎక్కిన ఓటర్లు
- ఎన్నికలను బహిష్కరించిన తండా వసూలు
- ప్రజాస్వామ్యానికి ముంచుకొచ్చిన ప్రమాదం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రపంచ దేశాల్లో ఓటు హక్కు కోసం ఎంతోమంది పోరాటాలు చేశారు. కానీ మనదేశంలో ఓటు హక్కు ఎంత విలువైనేడో ఓటర్లకు తెలియడం లేదు ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చి.. ఓటుకు నోటు అనే అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయ విలువలే ప్రాధాన్యం.. కానీ ఇప్పటి పరిస్థితి చూస్తే భవిష్యత్తులో ఓటుకు రేటు నిర్ణయించే విధానం వచ్చే అవకాశం కనిపిస్తుంది. ప్రజాస్వామ్యానికి ఆయుధంగా ఉన్న ఓటు... నేడు అంగట్లో సరుకుగా మారిపోయింది. ఓటుకు నోటు ఇస్తేనే ఓట్లు వేస్తామని స్థాయికి చేరింది. ఈ సాధరణ ఎన్నికల్లో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపించింది. గతంలో ఓటుకు నోటు ఇస్తే అది పెద్ద వార్త అయ్యేది... కానీ నేడు ఓటుకు నోటు ఇవ్వకపోతే ఓటర్లే ఆందోళన చేసి డిమాండ్ చేసే పరిస్థితికి వచ్చింది. అక్షరాస్య తో సంబంధం లేకుండా సామాజిక స్పృహతో మంచి నాయకున్ని ఎన్నుకునే ఓటర్లు తమ ఓటును నోటుకు అమ్ముకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. ఎవరు ఎటు పోతే నాకేంది... నాకు మాత్రం నోటిస్తేనే ఓటేస్తామని పరిస్థితి వచ్చింది. గంప గుర్తుగా ఓటర్లు ఓటును అమ్ముకుంటుంటే నేతలు దేశాన్ని అమ్ముకుంటున్నారు.

ఊహించని రీతిలో ఓటర్ల చైతన్యం

ప్రజాస్వామ్యంలో ఎన్నికల కీలకం... ప్రజల చేత ఎన్నుకున్న నాయకుడు ప్రజా సమస్యల పరిష్కరిస్తారని నమ్మకం ఉండేది. అభివృద్ధి చేస్తారని విశ్వాసం ఉండేది. ఆదిశగా గతంలో ఓటర్లు ఓటు అడిగేందుకు వచ్చిన నేతలను ప్రశ్నించేవారు. నీకు ఓటు వేస్తే మా గ్రామానికి ఏం చేస్తావ్ అని అడిగేవారు. ఆనాడు అక్షరాస్యత తక్కువ ఉన్నప్పటికీ ఓటు విలువ గుర్తుంచుకొని మంచి నాయకులను ఎన్నుకునేవారు. అక్షరాస్యత పెరుగుతున్న కొద్దీ ఓటర్లలో ఊహించని రీతిలో చైతన్యం వచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఓటుకు ఎంత ఇస్తావని స్థాయికి ఎదిగిపోయారని చెప్పుకుంటున్నారు. ఊరిలో అభివృద్ధి మాకెందుకు అనే స్థాయికి చేరింది. కేవలం డబ్బులు మాకెందుకు ఇవ్వరు అని ప్రశ్నించే స్థాయికి ఎదిగారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడి డబ్బులు పంచారు. మరో మారు ఎవరైనా డబ్బులు ఇస్తారేమోనని వేచి చూసి అదనంగా డబ్బులు ఇచ్చిన తర్వాతనే ఓటు వేసేందుకు సిద్ధమయ్యారని ప్రచారం జరుగుతుంది. అందులో భాగంగానే మధ్యాహ్నం తర్వాత పోలింగ్ కేంద్రాల్లో ఓటరు బారులు తిరారని డబ్బులు ఇవ్వటం వలన ఓటింగ్ శాతం పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని గ్రామాలలో డబ్బులు ఎందుకు ఇవ్వరని నేతలను ప్రశ్నించిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. దీన్నిబట్టి చూస్తే ఓటుకు నోటు అనే చైతన్యం ఎంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు.

కోట్లు ఖర్చు చేసిన నేతలు

ప్రధాన పార్టీల అభ్యర్థులు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో కోట్లలో డబ్బును ఖర్చు చేశారు. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ప్రచారం కోసం వచ్చిన పైడ్ ఆర్టిస్టులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం 500 రూపాయలు క్వార్టర్ బాటిల్ ఇచ్చినట్టు సమాచారం. ఇలా నెలరోజుల పాటు పేడ్ ఆర్టిస్టులను నేతలు పోషించారు. గ్రామాల వారిగా ప్రచారం చేసేందుకు ఇన్చార్జిలను నియమించి వారికి లక్షల రూపాయలు ముందుగానే అందజేసినట్లు తెలిసింది. అధికార బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు. ఓటుకు వేయి రూపాయల నుంచి 4000 రూపాయల వరకు అందించారు కాంగ్రెస్ పార్టీ ఓటు 500 నుంచి 3000 రూపాయల వరకు ఇచ్చారు దీనికి తోడు పట్టణాల్లో గ్రామాల్లో తండాల్లో చికెన్ మటన్ ను విపరీతంగా పంచిపెట్టారు ప్రతి ఇంటికి క్వార్టర్ బాటిల్ మద్యాన్ని అందించారు. ఒక్కొక్క నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలు ఎన్నికల కోసం ఖర్చు చేసినట్లు సమాచారం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 3000 కోట్ల రూపాయలు ఎన్నికల ఖర్చు అయినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సీపీఐ(ఎం)తో అవగాహన పెట్టుకుంటే బాగుండేది

- పొరపాటు నిర్ణయం కాంగ్రెస్ కార్యకర్తల మనోగతం

నవతెలంగాణ - భువనగిరి

మునుగోడు ఎన్నికల మాదిరిగా సీపీఐ(ఎం)తో అవగాహన పెట్టుకుంటే బాగుండేదని ఇంత టెన్షన్ ఉండేది కాదని బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలు, చివరి వరకు కాంగ్రెస్‌తో కలుస్తామన్న రెండు సీట్ల కోసం మా ఊపిరి పోయేంత టెన్షన్ తెచ్చుకున్నామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులు తలలు పట్టుకుంటున్నారు. అధిష్టానాలు సీపీఐ(ఎం) పట్ల తక్కువ అంచనా వేశాయని అదే ప్రస్తుతం తమకు ముప్పుగా మారాయని ఇరు పార్టీల నాయకులు పేర్కొంటున్నారు. పలు నియోజకవర్గాలలో నువ్వా నేనా అన్న చందంగా పోటీ ఉండడంతో గురు ,శుక్రవారాల్లో తీవ్రంగా ఆలోచనలు చేశారు. ఒక చిన్న ఆలోచన మా జీవితాలను మార్చేటట్లు ఉందని వాపోతున్నారు



కమ్యూనిస్టులతో అవగాహన కుదురుచుకుంటే పటిష్టమైన క్యాడర్ ఓటర్లు నేరుగా కలిసే వాడని ఎక్కడెక్కడ ఇబ్బందులు ఉన్నాయో అసంతప్తి వాదులు ఉన్నారో వాళ్లను వారు గుర్తించే వారిని పేర్కొన్నారు.అసంతృప్తి వాదులను ఇబ్బందులను గుర్తిస్తే వాటిని ఏదో ఒక రూపంలో పరిష్కరించుకునేవాళ్ళమని అభ్యర్థులు తెలిపారు. సిపిఎం గొంతెమ్మ కోరికలు కోరలేదని రెండు నియోజకవర్గం వదులుకుంటే సుమారు 40 నియోజకవర్గాల్లో వాళ్లకు ఉన్న రెండు నుంచి 10శాతం ఓట్లు ఉపయోగపడేవని తెలుపుతున్నారు. వారు బలంగా ఉన్న ఉమ్మడి జిల్లాల్లో ఖమ్మం, నలగొండ, వరంగల్ జిల్లాలలో గెలుపు ఓటమి శాసించే వారిని పేర్కొంటున్నారు . వారి అనుబంధ సంఘాలు సంఘటిత ,అసంఘటిత కార్మిక, వ్యవసాయ, రైతు సంఘాలు, బలంగా ఉన్నాయని ఆ సానుభూతిపరులను మన వైపు తీసుకునే అవకాశాలు మెండుగా ఉండేవని పేర్కొన్నారు. అంతేగాక వాళ్లు బీజేపీని పూర్తిస్థాయిలో అడ్డుకునే వారని హైదరాబాద్ అదిలాబాద్ నిజాంబాద్ మినహాయించి ఎక్కడ వాళ్లకు డిపాజిట్లు రాకుండా చేసేవారని పేర్కొన్నారు. అంది వచ్చిరా అవకాశాల్ని వదులుకోవడం అంటే ఇదేనని ఇది ఒక చారిత్రాత్మకమైన తప్పిదమని ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా కమ్యూనిస్టులు ముఖ్యంగా సిపిఎం అండ తీసుకోవాలని ధీమాగా ఎన్నికల్లో పాల్గొనవచ్చు అని తెలుపుతున్నారు. మునుగోడు మద్యాంతర ఎన్నికల్లో వారి యొక్క ప్రచార శైలి ఎంత లాభం చేకూరిదో తెలిసిన కొందరు నాయకులు అడ్డుకట్టు వేయడంతో అధిష్టానం అవగాహన పైన ఆలోచించిన నిర్ణయాలను వెనుకకు తీసుకున్నారు.



పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

శాసనసభ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం)ను ఆదరించిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలుపుతున్నట్టు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శుల సమావేశం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు నాగారపు పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆప్యాయత,అనురాగాలు చూపించి ఆదరించారని తెలిపారు.నియోజకవర్గంలోని జిల్లా, మండల, పట్టణ, గ్రామ నాయకులు, సానుభూతిపరులు ఎంతో కష్టపడి 20 రోజులుగా విజయం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.యాదగిరరావు, పి. శేఖర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లెవెంకటరెడ్డి, కే.అనంత ప్రకాష్ ,షేక్‌యాకుబ్, దుగ్గిబ్రహ్మం, పాండునాయక్, కే.నగేష్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,సిరికొండశ్రీను, బాలునాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి 89.91, ఆలేరు 90.77శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి నియోజకవర్గం లో 89.91శాతం పోలింగ్ నమోదైంది. పురుషుల ఓట్లు 10,7618 మహిళలు 10,9322 థర్డ్ జెండర్ ఒకరు మొత్తం 216,941 అందులో ఓటు వినియోగించుకున్న వారు పురుషులు 97,572 మహిళలు 97,450 థర్డ్ జండర్ సున్నా, మొత్తం ఓటు వేసిన వారు 1,95,061, లలో 89.91 శాతం ఓట్లు వేశారు. ఆలేరు నియోజకవర్గంలో 90.77శాతం పోలింగ్ నమోదైంది. పురుషుల ఓటు 1,16,708 మహిళలు 1,16,539 థర్డ్ జెండర్స్ 19 మొత్తం ఓట్లు 2 33,266 వీటిలో ఓట్లు వేసిన వారు పురుషులు 1,07,278 మహిళలు 1,04,447 థర్డ్ జెండర్స్ 19 మొత్తము 2,11,744మంది ఓట్లు వినియోగించుకున్నారు మొత్తము 90.77శాతం. భువనగిరిలో పురుషులు పదివేల 46 మంది మహిళలు 11 842 మంది ఓటు వినియోగించుకోలేదు ఆలేరులో పురుషులు 9430 మహిళలు 12092 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు.

ధన ప్రవాహం శాపనార్థాలు

యాదాద్రి జిల్లాలోని భువనగిరి ఆలేరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ధన ప్రవాహం ఏరులై పారింది. అందనివారు తన నోటికి ఎంత వస్తే అంత శాపనార్థాలు పెట్టారు. ఎన్నికలకు నాలుగు రోజుల ముందు కాంగ్రెస్ పంపకాలు మొదలుపెట్టగా బీఆర్ఎస్ రెండు రోజుల ముందు పంపకాలు చేసినట్లు సమాచారం కాంగ్రెస్ వారు బిఆర్ఎస్ కమ్యూనిస్టులను, సానుభూతిపరులను మినహాయించి డబ్బులు పంపడం చేయాలని నిర్దేశించుకున్నారు. బీఆర్ఎస్ వాళ్లు కమ్యూనిస్టులను వారి సానుభూతిపరులను కాంగ్రెస్ వారిని మినహాయించి డబ్బులు పంపడం చేయాలని నిర్దేశించుకున్నారు. బిజెపి శ్రేణులు ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల నుండి పెద్ద ఎత్తున ఓట్లు వేపిస్తామని నగదు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.

దివీస్‌లో మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్‌లో దివీస్ జనరల్ మేనేజర్ సత్యచంద్రదివి వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దివీస్ పరిశ్రమలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని అథరైజ్‌డ్ ఆఫీసర్ వీవీఎల్.నర్సింహారావు, దివీస్ వైస్ ప్రెసిడెంట్స్ ఎస్.రామకష్ణ, జి. హేమంత్, పెండ్యాల శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, వై.తారకసత్యప్రసాద్, జి.బాలకిశోర్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ కో ఆర్డినేటర్ ఎం.సావిత్రిలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో



550 మంది దివీస్ పరిశ్రమ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ శిబిరంలో హైద్రాబాద్‌లోని నిలోఫర్ హాస్పిటల్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆరోహి బ్లడ్ హైద్రాబాద్ వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర, డాక్టర్ రాములు, వైద్య సిబ్బంది, దివీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.